# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా
- కాంగ్రెస్ నుంచి వందలాది మంది బీఆర్ఎస్‌లో చేరిక

ఖలీల్‌వాడి,అక్టోబర్ 12 :ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని.. కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో నగరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 200 మంది గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే పార్టీ బీఆర్ఎస్ అని, పార్టీలో చేరిన వారందరికీ తామంతా రక్షణ కవచంలా ఉంటామన్నారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొమ్మిదేండ్లలో చేసి చూపించామని, నగరంలో సంక్షేమం అందని గడప లేదని, అభివృద్ధి చేయని గల్లీ లేదని, మనం చేసిన ప్రతి పని మన కండ్ల ముందే ఉందన్నారు. అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మల్లేశ్‌యాదవ్, ధర్మపురి, అంతరెడ్డిదేవి, బోడిగం నరేశ్, బబ్బు కరిపె రాజు, బోడిగం రాజశేఖర్, కోడిపాక రఘురాం, సాయి కృష్ణ, క్రాంతి, రాము, హాజరే, నరేశ్, బోడిగం గోపి, ప్రకాష నగేష వరప్రసాద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే షిండేకు మైనారిటీల మద్దతు



ఎమ్మెల్యే హన్మంత్ షిండేను సన్మానిస్తున్న మైనారిటీలు

నిజాంసాగర్, అక్టోబర్ 12 : బిచ్కుంద మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి బిచ్కుంద పట్టణానికి చెందిన మైనార్టీలు ఎమ్మెల్యే హన్మంత్‌షిండేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో మైనార్టీ షాదీఖాన నిర్మాణం కోసం ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఇటీవల రూ.50లక్షలు మంజూరు చేయించడంతో పాటు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేను సన్మానించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే షిండే వెంటే ఉంటామంటూ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గఫార్, అక్బర్ అహ్మద్, జావీద్, ముఖీద్, హుస్సేన్, యూసుఫ్, హాజీ రషీద్, ముజ్జు, గౌస్, ఖలీల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రావ్‌దేశాయ్, నాయకులు రాజు శ్రీహరి, బాలు తదితరులు ఉన్నారు.

# వాహన రంగంలో రాష్ట్రం అద్భుత ప్రగతి



కియా షోరూంను ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- కియా షోరూం ప్రారంభం

డిచ్‌పల్లి, అక్టోబర్ 12 : జిల్లాకు అంతర్జాతీయ ఆటోమొబైల్ కంపెనీలు వరుస కడుతున్నాయి. ఇందులో భాగంగా మరో ప్రఖ్యాత ఆటోమొబైల్ కంపెనీ తమ షోరూమ్‌ను జిల్లాలో ఏర్పాటు చేసింది. నిజామాబాద్ నగర శివారులో గురువారం కియా నూతన షోరూంను అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కియా రీజినల్ మేనేజర్ కియో ఇండియా జోంఘె రియూతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్తా, జీవన్‌రెడ్డి, హన్మంత్‌షిండే, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, రవికిరణ్‌గౌడ్‌తో పాటు జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ వ్యాపార, వాణిజ్య వర్గాలకు చెందిన వారు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులు ఇక్కడ కియా షోరూంను ఏర్పాటు చేసిన పోచారం సురేందర్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వాహనరంగం అద్భుతంగా దూసుకెళ్తున్నదని.. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు కారణమని తెలిపారు. అంతర్జాతీయంగా పేరొందిన కియా వంటి ఆటోమొబైల్ సంస్థలు జిల్లాలో షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హైదరాబాద్‌లో మాత్రమే లభించే వాహనాలను నిజామాబాద్ ప్రాంతంలోనే దక్కించుకునే అవకాశం కలిగిందన్నారు.

కార్యక్రమంలో నగర మేయర్ నీతూ కిరణ్, ధర్పల్లి జడ్పీటీసీ జగన్ బాజిరెడ్డి, డిచ్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ, లక్ష్మినర్సయ్య, దండుగుల సాయిలు, పద్మారావు, తదితరులు ఉన్నారు.

# ఢిల్లీ సైన్స్ ఎగ్జిబిషన్‌లో సత్తాచాటిన చందూర్ విద్యార్థి



ఢిల్లీలో తన ప్రయోగంతో చందూర్ ఉన్నత పాఠశా ల విద్యార్థి సిద్ధూ

చందూర్, అక్టోబర్ 11 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న విద్యార్థి సిద్ధూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో సత్తాచాటాడు. ఆటోమేటిక్ స్టాప్ వాటర్ హీటర్‌ను కనిపెట్టి జిల్లా నుంచి జాతీయస్థాయికి ఎంపికై ప్రస్తుతం ఢిల్లీలో ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నాడు. పాఠశాల బృందం, గ్రామస్తులు ఈ సందర్భంగా సిద్ధూకు అభినందనలు తెలిపారు. సిద్ధూ మాట్లాడుతూ జాతీయ స్థాయికి ఎదిగేలా సహకరించిన టీచర్ భారతికి కృతజ్ఞతలు తెలిపారు.

# కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు



పోలీసు ఉద్యోగాలు సాధించిన వారితో జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, నుడా చైర్మన్ సంజీవరెడ్డి తదితరులు

- జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్
- ఉచిత శిక్షణ పొందిన 35మందికి పోలీసు ఉద్యోగాలు
- సన్మానించిన ప్రజాప్రతినిధులు

డిచ్‌పల్లి అక్టోబర్ 12 : డిచ్‌పల్లి 7వ బెటాలియన్ పోలీస్ క్యాంప్‌లో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన బాజిరెడ్డి కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొంది పోలీసు ఉద్యోగాలు సాధించిన 35 మందిని గురువారం రూరల్ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన వారు జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచితంగా నిర్వహించిన కోచింగ్ సెంటర్ ద్వారా ఉద్యోగాలు సంపాదించుకున్నామని, ఎమ్మెల్యేకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, కోచింగ్ సెంటర్ డైరెక్టర్ నీరడి దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండారం విద్యార్థినికి ప్రధాని నుంచి ప్రశంస



ప్రధాని మోదీ నుంచి వచ్చిన అభినందన పత్రంతో చైతన్యశ్రీ, ఉపాధ్యాయులు

నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 12 : మండలంలోని గుండారం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అన్నం చైతన్యకు ప్రధానమంత్రి మోదీ నుంచి ప్రశంసలు లభించాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్‌నాథ్ తెలిపారు. ప్రధాని పరీక్ష పే చర్చలో చురుగ్గా పాల్గొని చక్కని సలహాలు అందించినందుకు చైతన్యశ్రీని అభినందిస్తూ ప్రధాని కార్యాలయం నుంచి అభినందన పత్రం గురువారం పోస్టులో పాఠశాలకు చేరింది. గుండారం గ్రామానికి చెందిన రైతు బుచ్చిబాబు-పావనిల కూతురు చైతన్యశ్రీ ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహల్య, ఆరోగ్యరాజ్, శ్రీపాద్, డాక్టర్ వారె దస్తగిరి, గిరిధర్, ప్రణీత, నవీనకుమారి, నాందేవ్, పుష్పలత, వినోద్‌కుమార్, డాక్టర్ కాసర్ల కవిత పాల్గొన్నారు.